


Based on Real Story

# పాలగుండంలో
# పసిడి బొమ్మ

ఎ. గంగోత్రి

Palagundamlo Pasidi Bomma

A. Gangothri

# PALAGUNDAMLO
# PASIDIBOMMA

Gangothri Ashannagari
B.Sc.(MPC) III Year
TGSWRDC, Nizamabad.

SCHOOL OF
EMERGING WRITERS

We sincerely thank

Dr. ALAGU VARSHINI

Secretary, TGSWREIS

| | | |
|---|---|---|
| Book Title | : | Palagundamlo Pasidibomma |
| Author | : | Gangothri Ashannagari |
| Chief Editor | : | Dr. K. Sandhya Deepthi |
| ISBN | : | 9789348512239 |
| First Edition | : | 2024 |

Copyright© **Gangothri Ashannagari**

The authors are responsible for the contents of their papers compiled in the publication. The publishers or the printers or the editors are not responsible to any consequences of copyright infringement for the works presented in this volume. In spite of best efforts, there could be some errors in this publication and the reaches are requested to communicate any errors to the editors to avoid any such errors in future.

**Paramount Publishing House**

Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
Sales Offices:
Hyderabad
Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
New Delhi
C/14, SDIDC Work Centre Jhilmil Colony, New Delhi-100095,
paramountpublishers@gmail.com I alluriasr2005@yahoo.com
Published by Krishna Prasad Alluri for Paramount Publishing House and printed by him at Sai Thirumala Printers.

SCHOOL OF
EMERGING WRITERS
TGSWREIS

# ముందుమాట

"బ్రహ్మోండమే బిచ్కుంద" ఆద్యంతం చాలా ఆసక్తిగా ఉంది. రచయిత్రి కుమారి గంగోత్రి డిగ్రీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి అయినా రచనలో మంచి పరిపక్వత కనబర్చింది. ప్రతి పాఠకుడికి అర్థమయ్యేవిధంగా కథ సాగుతుంది. కథ ఒక ప్రాంతానికి సంబంధించిన వాస్తవ సంఘటనల ఆధారంగా రాయబడిందని రచయిత్రి చెప్పుకుంది. ప్రధానంగా ఇందూరు జిల్లాకు చెందిన బిచ్కుందలో పురాతన దేవాలయంలో జరిగిన సంఘటనల ఆధారంగా రాసిన కథ. ముఖ్యంగా రచయిత్రి ఆలయ చరిత్రకు ప్రాముఖ్యం ఇస్తూ, దైవశక్తి మహిమను మనముందు ఉంచే ప్రయత్నం చేసింది.

సుదీర్ఘమైన ఈ నవలిక పాత్రలు తక్కువగా ఉన్నా ప్రతిపాత్ర చాలా ముఖ్యమైనదిగా అన్పిస్తుంది. ఈ కథలో పాత్రలు కల్పితమైనప్పటికీ రచయిత్రి ఎక్కడా తనపేరును ప్రస్తావించకుండా కథలో ముఖ్యపాత్ర పోషించింది. ఈ కథలో మరో ముఖ్యమైన పాత్ర కావ్య. గొప్ప వ్యక్తిత్వమున్న అందమైన యువతిగా, మంచి స్నేహితురాలిగా కావ్య కన్పిస్తుంది. తన చిన్ననాటి స్నేహితుడు అర్జున్ మరణాన్ని జీర్ణించుకోలేని కావ్య అతని మరణం వెనక రహస్యాన్ని తెలుసుకొనుటకు చేసే ప్రయత్నం ఆసక్తిగా ఉంటుంది. కావ్యను ఇష్టపడే వ్యక్తిగా రాకేష్ కావ్యకు అన్ని వేళలా అండగా ఉంటూ ప్రేమకు చక్కటి నిర్వచనం ఇచ్చాడు.

ఈ కథను రచయిత్రి మలచిన తీరు నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. కథను చదవడం ప్రారంభించిన పాఠకుడు కథను పూర్తయ్యేదాకా వదలడు అనడంలో ఎటువంటి సందేహం లేదు. కథ ఎంతో ఉత్కంఠగా సాగుతుంది. తరువాత ఏమి జరుగుతుందో తెలుసుకోవాలనే కుతూహలం ప్రతిపాఠకుడికి కలుగుతుంది. పాఠకుడి ఊహాశక్తికి అందకుండా రచయిత్రి కథను మలచిన తీరు అభినందనీయం. కథ చదివిన పాఠకుడు మంచి సందేశాన్ని గ్రహిస్తాడు. కథ ద్వారా రచయిత్రి తన లక్ష్యాన్ని సాధించిందని చెప్పవచ్చు. కథకు "బ్రహ్మోండమే బిచ్కుంద" అనే శీర్షిక సరిపోయింది. కథలో దైవశక్తికి కళంకం రాకుండా, ఊరి పెద్దలంతా కలిసి తీసుకున్న నిర్ణయం బాగుంది. పాలగుండంలో చావుల వెనక మిస్టరీని చేధించిన తీరుబాగుంది. నేటి సమాజంలో మనుషుల వైఖరిని విమర్శిస్తూ, ఎవరికైనా ఏదైనా సమస్యవస్తే అండగా నిలవాలని, సమస్యకు కారణాలు

అన్వేషించాలని, సమస్య పునరావృతం కాకుండా అందరూ పాటుపడాలని రచయిత్రి వెలిబుచ్చిన అభిప్రాయం బాగుంది. ఉన్న ఊరు కన్నతల్లితో సమానమని రచయిత్రి చక్కని సందేశం అందించారు.

చివరిగా ఒక్కమాట విద్యార్థులలో రచనాశక్తిని వెలికితీసి, వారిని రచనా వ్యాసంగం వైపు మరలిస్తూ, తెలుగు సాహిత్యాభివృద్ధికి ఘనమైన కృషిచేస్తున్న డాక్టర్ సంధ్యాదీప్తి గారు మరియు రజిత మేడం గార్లకు నాయొక్క హృదయపూర్వక అభినందనలు.

రచయిత్రి గంగోత్రి కలం నుండి ఇంకా చక్కటి సృజనాత్మకమైన, సందేశాత్మకమైన నవలలు వెలువడాలని ఆశిస్తూ, ఆశీరాభినందనలు అందిస్తున్నాను.

– సూరం ఆనంద్‌కుమార్
పాఠశాల సహాయకులు, తెలుగు
జి.ప.ఉ.పా. ఎల్లారెడ్డిపల్లి

## *Author's Note*

కవిత నుండి ఒక కథలా మారిన నా ఈ ప్రయాణమే నేను రాసిన కథ "పాలగుండంలో పసిడిబొమ్మ". ప్రతిఒక్కరికి ఏదో ఒక కళ ఉంటుంది ఆ కళ బయటకి రావడానికే సమయం పడుతుంది. అలా కవితలు రాస్తున్న నేను కథ ఎందుకు రాయకూడదు అన్న ఆలోచనే ఈ కథ రాయడానికి కారణం అయింది. ఏదో కథ రాయాలన్న ఆలోచన రాకుండా సమాజానికి ఒక మంచి విషయం అందజేయాలని అనుకున్న నేను బిచ్కుంద మా అమ్మమ్మ వాళ్ళ ఊరిలో ఉన్న పాలగుండం అనే గుడి గురించి రాయాలని మొదలుపెట్టాను.

"పాలగుండం" అనేది బిచ్కుందలో ఉన్న ఒక గొప్ప గుడి. ఆ గుడి యొక్క ప్రాముఖ్యతను మరియు దాని చరిత్రను తెలియజేయాలని అలాగే ప్రస్తుత సమాజంలో ప్రక్కవారి గురించి అలాగే ప్రస్తుత సమాజంలో ప్రక్క వారి గురించి పట్టించుకోకుండా ఎవరి పనులో వాళ్ళు మునిగిపోయి ఇతరుల పరిస్థితిని పట్టించుకోకుండా ఉంటున్నారు. అలా కాకుండా ఏదైనా ప్రమాదం వచ్చేవరకు చూసుకోకుండా అందరి గురించి కూడా ఆలోచించే మార్పు తేవాలని చేసిన ప్రయత్నమే నేను రాసిన కథ అలా కొందరైనా ఈ కథ చదివి మారుతారని ఆశిస్తూ చిరునవ్వుతో మీ రచయిత గంగోత్రిగౌడ్...

**గంగోత్రి ఆశన్నగారి**

CHIEF EDITOR:
Dr. K. Sandhya Deepthi

ILLUSTRATIONS BY:
Ms. Deepika Kondra

# *Letter to the Readers*

To exist, is to create. We wish our young souls to become creators of stories —stories that talk that sing, that move; stories that show and wish to be seen. School of Emerging Writers is enthralled by the essential vision, which is to democratise creativity: to let the minds of our up-and-coming generation of story-tellers delve into every possible dimension of thought, to let their imagination unfold the 'very own' narratives and to let their expression be channeled around ways which leave a liberal room to manoeuvre in the process of self-discovery.

The Book-Writing Project is keen to reconnoiter the process of sharing common imagination and how such a united creative spirit eventually shapes assertiveness among students towards thought. Academics establish strict frontiers; sometimes, institutionalise the charisma of growing and learning within the classroom contexts. Nevertheless, no one is better than a mentor who can map through the mental geography of student community. As a diverse range of skills among students are ceasing to evolve due to a lack of diversity in opportunities— primarily in the arts — one needs to choose to be disquiet about limiting someone's potential by not creating opportunities. Because, as teachers and leaders, we need to create spaces; spaces that accommodate all variety of talents. For that reason, an initiative as this becomes instrumental in constructing one's own creative capabilities outside the traditional framework of academics; discovering and trusting their own selves as capable individuals. We therefore, dream of a liberal space where the boundaries of language, of genre and of subject are discerningly alleviated, helping students stand up to their own individual and collective anxieties.

The famous martial artist, cultural icon and often ideally referred to as "artist + philosopher", Bruce Lee states, "You must be shapeless, formless, like water. When you pour water in a cup, it becomes the cup. When you pour water in a bottle, it becomes the bottle. When you pour water in a teapot, it becomes the teapot. Water can drip and it can crash. Be water, my friend." 'To be water', as Bruce Lee unequivocally suggests, be the life-force of this endeavour; be immeasurably accommodative of everything and every infinitesimal idea sparkling far away in the imaginative minds of this young generation. Discover the brightest and the farthest stars.

Dr. K. Sandhya Deepthi
Coordinator,
School of Emerging Writers,
TGSWREIS.

## About the Artists



The illustrations for the work are done by Ms. Deepika Kondra who is pursuing B.Com III year from TGSWRDC, Nizamabad. She hails from Nadipally, Dichpally mandal, Nizamabad district. Her interests include painting and engaging in creative works. Deepika says, "I am very much inspired by the story written by Gangothri as it has instigated curiosity and interest in me towards visualising the artwork for the book. This is my first attempt as an illustrator and I hope to do many more works in the future."colourful. I am very thankful to my friends, Rakshitha and Rachana for letting me engage in this delightful work and also special thanks to Dr. K. Sandhya Deepthi who have encouraged me all along to engage in art work."

# బ్రహ్మాండమే బిచ్కుంద

నేను నిజామాబాదు జిల్లాలోని చందూర్ గ్రామంలో జన్మించిన సాధారణ మనిషిని. మా తండ్రి గారిపేరు నర్సాగౌడ్, తల్లి గారి పేరు కవిత. మేము గౌండ్లోల్లం కనుక మా నాన్న కల్లుగీతకార్మికుడు. అమ్మ ప్రతి ఒక్క పనిని చురుకుగా చేసే సామర్థ్యం కలిగిన వ్యక్తి.

అమ్మ వాళ్ళ పుట్టింటి ఊరు బిచ్కుంద. బిచ్కుండ నుండి చందూర్‌కి చాలా దూరం ఉంటుంది. అత్తారింటి నుండి పుట్టింటికి వెళ్ళాలంటే కొద్దిపాటి కష్టమే అనుకోవాలి. మా అమ్మకి పెళ్ళైన కొత్తలో ఒక్క పని కూడా సరిగ్గా వచ్చేదికాదు. కానీ తను ఇప్పుడు ప్రతి ఒక్క పనిని అందరికంటే ముందుగా చెయ్యగలదు. తను నాన్నలో సగమై మా ప్రతీ ఒక్క కష్టసుఖాలను పంచుకొని ఇల్లుని సంతోషంగా చూసుకొనేది, అయితే మేము ముగ్గురు అక్కాచెల్లెల్లం, ఒక తమ్ముడు. అమ్మకి మాత్రం ముగ్గురు అన్నయ్యలు. అమ్మ ఒక్కతే ఆడపిల్ల అవ్వడం వల్ల అమ్మని చాలా గారాబంగా, ఎంతో ప్రేమగా చూసుకొనేవారు.

అమ్మను వాళ్ళ చెల్లెలాగా కాకుండా అమ్మలాగా చూసుకునే వారు. అందుకే అమ్మకి అన్నయ్యలు అంటే చాలా ఇష్టం. ఏ కష్ట మొచ్చినా మామయ్య వాళ్ళు ముందుకు వస్తారు. మేము అందరం కలిస్తే చాలా ఆనందంగా ఉండేవాళ్ళం.




A. Gangothri



సెలవుల్లో అమ్మమ్మగారి ఇంటికి

అమ్మమ్మ వాళ్ళింటికి ప్రతీ సెలవులలో వెళ్ళేవాళ్ళం. అమ్మమ్మ వాళ్ళ ఊరు అని కాదు కానీ, నాకు ఎవరైనా నీకు ఇష్టమైన ప్రదేశం పేరు అని అడిగితే మాత్రం బిచ్కుంద అని చెప్తా.

అంత ఇష్టం నాకైతే బిచ్కుంద అంటే. వెళ్ళినప్పుడల్లా కనీసం ఒకవారం ఉండకుండా మాత్రం మా చందూరుకు వచ్చేదాన్ని కాదు. ఏ చిన్న పండగ జరిగినా అక్కడ మాత్రం పెద్దపండగలాగా అనిపిస్తుంది. ఇంకా మామయ్య వాళ్ళు, అత్తయ్య వాళ్ళు, మరదల్లు, మరుదులు, అమ్మమ్మ, తాతయ్య వీళ్ళు ఉంటే చాలు ఒక పెద్ద పండగ. వాళ్ళతో ప్రతి నిమిషం ఆనందంగానే ఉంటుంది. అందుకే అక్కడికి వెళ్తే అసలు రావాలని అనిపించేది కాదు.

అయితే ఒకసారి నేను ఇంటర్‌లో ఉన్నప్పుడు కరోనా రావడంతో కాలక్షేపం కాకపోవడంతో బిచ్కుందకి వెళ్ళి, అక్కడ వారంరోజులు ఉండి సరదాగా గడిపి వద్దామని అనుకున్నాను. ఒక్కదాన్నే వెళ్ళాను ఎవరితోని వెళ్ళలేదు. వెళ్ళిన మొదటి రెండు రోజులు చాలా సరదగా గడిపాను.

A. Gangothri

మరుసటి రాత్రి కొద్దిగా నిద్రరావడంతో తొందరగా పడుకున్నాను. తరువాతరోజు ప్రొద్దునలేచి గదినుండి బయటకి వచ్చి చూసేసరికి మా వీధిలో అందరూ ఏదో హడావిడిగా, ఆందోళనగా, కొంతమంది ఏడుస్తూ గుమిగూడి ఉన్నారు. మా అత్తయ్య, అమ్మమ్మ వాళ్ళు కూడా అక్కడే ఉన్నారు. అయితే నాకు ఏమీ అర్థంకాక, ఏంటా? అని చూద్దామని వెళ్ళాను. చూసేవరకు ఒక శవం పడుకోబెట్టి చుట్టూ అందరూ కూర్చొని ఏడుస్తూ ఉన్నారు.

ఆ శవాన్ని చూస్తే ఎంత ఘోరంగా ఉందంటే తన ముఖం మొత్తం నీటి బొబ్బలతో మరియు తన ఎడమ కన్ను ఏవో పురుగులు పొడుచుకు తిన్నట్లు, తన శరీరం మొత్తం పొట్టులేసి రక్తం అక్కడక్కడ కారినట్లు ఉంది. అయితే ఆ శవం ఒక అమ్మాయిది. అందరూ తను అమ్మాయి కావడంతో చాలా ఘోరంగా తన గురించి మాట్లాడుకుంటున్నారు. వాళ్ళ అమ్మ నాన్న అయితే చాలా ఏడ్చారు. నాకు ఏమీ అర్థంకాక కొద్దిసేపు చాలా బాధపడుతూ ఆ శవాన్నే గమనించాను.



A. Gangothri



అమ్మమ్మ నేను అక్కడికి రావడం చూసింది. కొద్దిసేపయ్యాక అమ్మమ్మ నన్ను ఇంటికి తీసుకెళ్ళిపోయింది. కానీ నేను మాత్రం  ఆ శవం ఎందుకు అలా అయింది అసలు తనకు ఏమయ్యుంటుంది అని ఆలోచిస్తూ ఉండిపోయా. అమ్మమ్మకి అడుగుదాం అని అనుకున్నా కానీ చెప్తుందో లేదో అని అడగలేదు. ఆ రోజు మాత్రం నాకు సరిగ్గా ఏమి తినాలనిపియ్యలేదు. సరిగ్గా నిద్ర రాలేదు. ఇదంతా చూసాక తనది మాత్రం తప్పనిసరిగా హత్యనేమో అని నాకు అనుమానం వచ్చింది. నాకు ముందునుండే క్రైమ్‌స్టోరీలు, దెయ్యాల స్టోరీల మీద చాలా ఆసక్తి. వాటిమీద కొద్దిగా అవగాహన కూడా ఉండడంతో ఎక్కువగా నేను వాటికి సంబంధించిన సినిమాలను చూసేదానిని. కాబట్టి నాకు ఆ దృశ్యం చూసాక ఆమెకి ఏమైందో తెలుసుకుందామని ఆసక్తి పెరిగింది.

ఆ దృశ్యం చూస్తే, హత్య అని, "అసలు తను ఎందుకు హత్యచేయబడింది? ఎవరు చేసుంటారు? లేక తను ఒకవేళ ఆత్మహత్య చేసుకుంటే తన శరీరం మీద ఎందుకు ఆ గాయాలు ఉంటాయి? అయినా ఒకవేళ ఆత్మహత్య చేసుకుంటే తనకు అంతపెద్ద బాధ ఏమి వచ్చింది?" అన్న రకరకాల ప్రశ్నలు నన్ను పీడిస్తున్నాయి. తనకి ఏమైందో ఎలా అయినా తెలుసుకోవాలని నిర్ణయించుకున్నాను. ఆరోజు రాత్రి పడుకొని తర్వాత అడుగుదాం అని అనుకున్నాను.

ప్రొద్దున లేచి అమ్మమ్మ దగ్గరికి వెళ్ళాను. అమ్మమ్మ నన్నుచూసి "అసలు ఏమైంది? ఎందుకలా ఆందోళనగా ఉన్నావు? నిన్న శవం చూసిన నుండి నువ్వు అలానే ఉన్నావు, శవాన్ని చూసి భయపడ్డావా?" అంటూ అడిగింది.



A. Gangothri



అయితే నేను అమ్మమ్మకి విషయం చెప్పా. కాదు అసలు తనకి ఏమైంది? తను ఎలా చనిపోయింది? అమ్మమ్మ! నాకు చెప్పు అంటూ అడిగా, అమ్మమ్మ ఇప్పుడు ఎందుకు దాని గురించి నువ్వు సంతోషంగా తిని పడుకో, పో, అంటూ చెప్పలేదు. కానీ నాకు మాత్రం అసలు ఎందుకు అమ్మమ్మ చెప్పట్లేదు? అసలు ఏమయ్యుంటుంది? ఎలాగైనా తెలుసుకోవాలి అని అనుకున్నాను. కానీ ఎవరిని అడుగుదాం అనుకున్నా అడగాలనిపివ్వలే. సాయంత్రం మళ్ళీ అమ్మమ్మ దగ్గరికే వెళ్ళి, అమ్మమ్మా! ప్లీజ్ చెప్పు అని అడిగితే కొద్దిసేపు ఆలోచించి.. తను ఆత్మహత్యో, హత్యో అని ఎవరికీ తెలీదు. అసలు ఏమైందంటే, అంటూ ఇలా చెప్తుంది.

పురాతన కాలంలో పెద్దలు కట్టించబడిన ఒక మహిమగల దేవతగుడి పేరే పెద్దమైసమ్మ. అప్పట్లో ఊరి పెద్దవాళ్ళందరు కలిసి అభివృద్ధి చేద్దామని, అది యాత్రాస్థలం అయితే వాళ్ళ ఊరికి మంచి ప్రాముఖ్యత వస్తుందని ఆ గుడిని అందంగా కట్టించాలని నిర్ణయించారు. అయితే, దాని నిర్మాణం కోసం ఎంత కష్టమయినా మంచిగా ఉండాలని అనుకున్నారు. గుడి చిన్నదైనా కూడా దానికున్న మహిమ మాత్రం అనంతం. అయితే దాని గురించి మాట్లాడినప్పుడు ఇలా కట్టాలని నిర్ణయించుకున్నారు. గుడిలో మంచిగా విగ్రహం పట్టేలా కట్టినా కూడా, దానిముందు మాత్రం ఎందుకు బావిని కట్టాలని అనుకున్నారో తెలీదు కానీ, ఒక బావిని మాత్రం కట్టాలని నిర్ణయించారు.



A. Gangothri



ఆ బావికి మంచి ప్రాముఖ్యత ఉండేలా చూడాలని అనుకున్నారు. ఆ గుడి విలువను అందరికి తెలిసేలా ఆ బావిని గుడిముందే కట్టాలని అనుకున్నారు. గుడి నిర్మాణానికి అందరు సహాయం చేశారు. కొన్ని రోజులలోనే గుడి నిర్మాణం పూర్తి అయ్యేవిధంగా పనిచేశారు. గుడి పూర్తయింది. తర్వాత ఆ గుడి ఉత్సవాలను ఎంతో అంగరంగవైభవంగా జరుపుకోవాలని ఊరిపెద్దలు ప్రచారం చేయమన్నారు. బోనాలు కూడా ఎత్తారు. మూడురోజులుగా ఆ గుడి ఉత్సవాలను జరుపుకున్నారు.

ఊళ్ళో వాళ్ళంతా ఆ గుడి ఉత్సవాల వల్ల ఎంతో ఆనందంగా ఉన్నారు. వారానికి ఒక్కసారైనా ఆ గుడికి వెళ్ళి మొక్కులను మొక్కి ఆనందంగా వాళ్ళ కుటుంబాలతో గడిపి వెళ్ళేవారు. ఆ దేవత అందరి మొక్కులను తీర్చేది అని అనేవారు. గుడికి వచ్చిన వాళ్ళందరూ ఆ బావిని చాలా ఆసక్తిగా చూసేవారు. ఆ బావిని చూస్తే ఎంతో కొత్త అనుభవం వస్తుంది అని అనేవారు. అందులో దేవత కొలువుంది అని ప్రజలు భావించేవారు. అందుకే ఆ బావికి “పాలగుండం” అని పేరుపెట్టారు. అది పంతులుగారు, పెద్దలు అందరూ కలిసి పెట్టిన పేరు. ఆ తర్వాత ఆ గుడికి చాలా ప్రాముఖ్యత వచ్చింది. చుట్టుపక్కల ఊరివాళ్ళు కూడా ఆ గుడి దగ్గరకు వచ్చి దేవుడికి మొక్కులు మొక్కి, ఆనందంగా గడిపి వెళ్ళేవారు.




A. Gangothri


పాలగుండం

అలా అందరూ ఆనందంగా ఉన్న సమయంలో హఠాత్తుగా పున్నమిరాత్రి గడిచిన తెల్లారి, పూజ చెయ్యడానికి గుడి దగ్గరకు వెళ్ళిన. పూజారి నీళ్ళ కోసం పాలగుండం దగ్గరకు వెళ్ళాడు. పాలగుండంవైపు చూసిన పూజారి హడలిపోయి, భయంతో అరిచాడు. అలా అరవడం వల్ల పూజారికి ఏమైందో అని ఊరి ప్రజలంతా గుడిదగ్గరికి వచ్చి గుమిగూడారు. ఊరి ప్రజలు కూడా ఆ పాలగుండాన్ని చూసి ఆశ్చర్యపోయి భయపడ్డారు. అసలు ఆ పాలగుండంలో ఏముందంటే ఒక శవం నీళ్ళలో తేలుతూ కనిపించింది. దాన్ని చూసిన ప్రజలు ఆ శవాన్ని బయటకు తీసారు. ఆ శవం మా ఊరిలో నివసించే ఒక వ్యక్తిది.

అయితే అందరూ కలిసి ఆ శవాన్ని పూడ్చిపెట్టారు. అంతా అయిపోయాక ఆ శవం గురించి ప్రజలందరూ దాని గురించే మాట్లాడుకున్నారు. ఏదో బాధ వల్ల ఆ వ్యక్తి ఆత్మహత్య చేసుకోవాలని పాలగుండంలో దూకాడని అన్నారు. మెల్లగా దాని గురించి అందరూ మరిచిపోయారు. తర్వాత కొన్నిరోజులు గడిచాయి.

ఒక నెల తర్వాత అక్కడ ఒక పండగ జరిపారు. అందరూ మంచిగా చుట్టుపక్కల ఉన్నవాళ్ళు కూడా వచ్చి ఆరోజు అక్కడ సంబరాలను ఆనందంగా జరుపుకోవాలని వెళ్ళారు. ఆ తర్వాత పండగ తెల్లారి ఆ ఊరిపెద్ద గుడిదగ్గరకు వెళ్ళాడు. అతను పాలగుండం దగ్గరకు వెళ్ళినప్పుడు అతను దాన్నిచూసి ఊరందరిని పిలిచాడు. ఊరివాళ్ళందరూ ఏమైందో అని వచ్చి చూసేసరికి శవం నీళ్ళలో తేలుతూ కనిపించింది. అయితే మళ్ళీ ఊళ్ళో వాళ్ళందరూ ఆశ్చర్యపోయారు. మళ్ళీ ఒక శవం ఏంటి? అని అందరూ భయపడ్డారు.

కానీ అందరూ దాని గురించి ఎక్కువగా ఆలోచించలేదు. అందరూ అతను ఏదో ఒక బాధవల్లనే ఆత్మహత్య చేసుకోవాలని పాలగుండంలో దూకాడని అనుకున్నారు. కొంతమందికి అనుమానం వచ్చింది. కానీ అంతగా పట్టించుకోలేదు.



A. Gangothri


పాలగుండం
వైకుంఠ ధామం
చర్చించడం

అలా అప్పటినుండి ఎవరు పట్టించుకునేవారులేరు. కొందరు పట్టించుకునేవాళ్ళు వేరేవాళ్ళతో దీని గురించి చర్చిస్తే వాళ్ళు, వీళ్ళనే నమ్మేటట్లు అది ఆత్మహత్యనే అనీ, అతనికి ఇంట్లోవాళ్ళతో ఏదో గొడవ ఉందంట అందుకే చనిపోయారు అంటూ వాళ్ళను కూడా ఆ ఆలోచన నుండి తప్పేటట్లు చేశారు. అలా పట్టించుకునేవాళ్ళు ఎవ్వరు లేకపోవడం వల్ల ఊళ్ళోని ఆ రోజులు గడుస్తున్నకొద్ది పాలగుండంలోని శవాలు పెరగడం మొదలైంది. దాని గురించి ఆలోచించే ఊరిపెద్దలేమో, “ఆ గుడికి ఏమి సంబంధంలేదు. అందరూవాళ్ళు కావాలనే ఆ పాలగుండంలో పడి చనిపోతున్నారు. చనిపోయేవాళ్ళందరు గుడిదగ్గరకి వచ్చి పాలగుండంలోనే దూకుతున్నారు.” అని పాలగుండం మూసివేద్దామని మాట్లాడుకొని పూజారితో చెప్పారు.

ఆ పాలగుండంలో పడి చనిపోవడానికి కారణం ఏంటో కాని అది దేవతమీద ప్రభావం చూపేలా ఉందని, వాళ్ళు చనిపోవడానికి కారణం ఏదైనాసరే అది మాత్రం దేవత అయితే కాదని, దేవత మీద అబంధాలు రావద్దని పాలగుండాన్ని మూసివెయ్యండి అని పూజారి కూడా ఒప్పుకున్నాడు. కానీ దానిమీద నమ్మకం ఉన్న ఊరిప్రజలేమో ఆ బావిని మూసివెయ్యడానికి అంగీకరించలేదు. ఎప్పటిలాగానే గుడికివెళ్ళి మొక్కి వస్తున్నారు. కానీ ఆ పాలగుండంలో చావులు మాత్రం ఇంకా జరుగుతూనే ఉన్నాయి. అసలు విషయం ఏమిటంటే ఈ పెద్దమైసమ్మ గుడి ఎక్కడో కాదు మన ఇంటిముందు గుట్టమీద ఉండే గుడే అని అమ్మమ్మ కథంతా చెప్పింది.




A. Gangothri



ఇకవెళ్ళి పడుకో అయిపోయింది కథ అన్నది. ఆ కథ చెప్పడం అయిన తర్వాత నేను పడుకున్నాను. కానీ నాకు నిద్రపట్టడం లేదు. అదంతా విన్నాక అసలు నిజంగానే వాళ్ళందరూ ఆత్మహత్య చేసుకున్నారా? అలా అయితే పున్నమి తర్వాతనే ఎందుకు చనిపోతారు? అంటూ ఏవేవో ఆలోచనలు వచ్చాయి. కానీ ఏమో మరి నిజంగానే వాళ్ళు ఆత్మహత్య చేసుకున్నారేమో అని నేను ఆలోచిస్తూ పడుకున్నాను. తెల్లారిలేచి పనిచేస్తుండగా ఆ గుడివైపు చూసాను. మళ్ళీ నాకు ఆ అమ్మాయి గుర్తొచ్చింది. తను ఎందుకు చనిపోయింది? ఏం బాధ ఉండుంటుంది అని ఆమె కూడా పున్నమి తర్వాతనే ఎందుకు చనిపోయిందని ఆలోచించా. అసలు నిజంగా ఆత్మహత్య అయితే పున్నమిరోజే చనిపోయేది కాదేమో అని నాకు అనుమానం వచ్చింది. నాకు దాని గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి ఇంకా పెరిగింది.

వెంటనే వాళ్ళ అమ్మానాన్నలను కలిసి విషయం ఏంటో తెలుసుకుందామనుకున్నాను. అలా ఆ రోజు వాళ్ళింటికి వెళ్దామని నిర్ణయించుకున్నాను. వాళ్ళింటికి వెళ్ళాను. వాళ్ళ అమ్మానాన్నలను చూస్తే బాధగా అనిపించింది. పాపం ఒక్క కూతురు ఎంతో గారాబంగా పెంచారు. కానీ కళ్ళముందే అలా కావడంతో వాళ్ళు తట్టుకోలేకపోయారు. ఇంట్లోకి వెళ్ళి కూర్చున్నాను. నా గురించి చెప్పి, వాళ్ళను నిజంగా ఆమె ఆత్మహత్య చేసుకుందా? అని అడిగాను. వాళ్ళు చాలా ఏడుస్తు, ఏమి చెప్పడంలేదు. వాళ్ళు ఆ బాధలో ఏమి మాట్లాడలేదు. నేను ఎంత అడిగినా, అయినా వాళ్ళు వద్దమ్మా, దాని గురించి మళ్ళీ తీసి బాధపెట్టకు అన్నారు. నేను అయినా వినకుండా చెప్పండి నేను ఏమిచెయ్యను ఆమె తప్పకుండా ఆత్మహత్య చేసుకోలేదు అని నేను అనుకుంటున్నాను, చెప్పండి, తనది ఆత్మహత్య అయితే కాదు కదా! అని అడిగాను.



A. Gangothri



వాళ్ళ అమ్మ ఏడుస్తూ ఏమో అమ్మ అసలు ఏమయ్యిందో తెలీదు కానీ ఆ పాలగుండం దగ్గరకు ఎందుకు వెళ్ళిందో తెలీదు. తను ఆత్మహత్య ఎందుకు చేసుకుందో కూడా తెలీదు అంటూ ఏడ్చింది. నేను అవునా మీరు ఆమె ఇంట్లో నుంచి బయటికి వెళ్ళడం చూడలేదా? అని అడిగాను. లేదు, మేము చూడలేదు అని చెప్పారు. మరి ఆమెకి మీతోకానీ, వాళ్ళఫ్రెండ్స్‌తో కానీ ఏమైనా గొడవలు ఉన్నాయా? అని అడిగాను, లేదు, తనకి అలాంటివి ఏమి లేవు. చాలా మంచిగా, ఆనందంగా ఉండేది ఇలా ఒక్కటేసారి హఠాత్తుగా ఈ వార్త వినిపించడం బాధాకరంగా ఉంది అంటూ బాగా ఏడ్చారు. మెల్లగా నేను వాళ్ళను ఓదారుస్తూ ఏడ్వకండి అంటూ ఇల్లు మొత్తం గమనిస్తూ ఉన్నాను. తర్వాత లేచి తన గదివైపునకు నడుస్తుండగా వాళ్ళ అమ్మ, ఆమె అదే గదిలో తను ఉండేది అని చెప్పింది.

నేను మూసుకున్న గది తలుపులను మెల్లగా తెరిచాను. లైట్స్ ఆన్ చేసాను. గోడమీద తన ఫోటో కళకళలాడుతూ ఆ చిరునవ్వును చూస్తే ఎంతో ఆనందంగా అనిపించేటట్లు కనిపించింది. కానీ పాపం ఆ చిరునవ్వు చెదిరిపోయిందని నాకు కూడా చాలా బాధగా అనిపించింది. మెల్లగా గదిలోకి వెళ్తూ అన్నీ చూస్తున్నాను. తన బెడ్‌మీద కూర్చున్నాను. అన్నీ పరిశీలిస్తున్నప్పుడు అక్కడ ఒక టేబుల్‌మీద ఏదో డైరీలాగా అనిపించి, లేచి అటువైపుగా వెళ్ళాను. దాన్ని చేతిలోకి తీసుకున్నాను. అది ఆ అమ్మాయి రోజూ రాసుకునే డైరీ. అది తెరిచి చదవడం మొదలుపెట్టాను.


Table


భావం:-
(కావ్య)

నా పేరు కావ్య, నేను పుట్టిన ఊరు బిచ్కుంద, మా ఇంట్లో అమ్మా నాన్న, నేను ముగ్గురమే ఉంటాము. అమ్మానాన్నలకు నేను ఒక్కదాన్నే. నాకు అమ్మానాన్నంటే ప్రాణం. వాళ్ళే నా ప్రపంచం, అమ్మ ఎంతో ప్రేమగా చూసుకున్నా నాకు మాత్రం నాన్నంటేనే ఎక్కువ ఇష్టం. తను నన్ను గారాబంగా చూసుకుంటాడు. అమ్మ అప్పుడప్పుడు నామీద అరిచినా నాన్న మాత్రం నన్ను ఒక్కమాట అనేవాడు కాదు. ప్రతీపనిలో తోడుండేవాడు, నా ఇష్టం కోసం ఏదైనా చేసేవాడు. అమ్మ ఇంట్లో పనిచేసేది. నాన్న బ్యాంక్‌లో పనిచేసేవాడు. కాబట్టి రోజు బ్యాంక్‌కి వెళ్ళి వచ్చేటప్పటికి కొద్దిగా లేట్ అయినా, నాకు అసలు కాలక్షేపం అయ్యేది కాదు. నాన్న వచ్చేవరకు ఎదురుచూసి నాన్నతోనే తినేదానిని.

మేము బిచ్కుందలో ఉన్నప్పుడు అక్కడ చాలా ఆనందంగా ఉండేవాళ్ళం. నేను బిచ్కుందలోనే చదువుకున్నాను. కానీ నన్ను పైచదువుల కోసం మంచి కాలేజీలో చదివించాలని నాన్న నన్ను హైదరాబాద్‌లో చదివించారు. నేను యం.ఎల్.టి. చదువుకోవాలని అనుకున్నాను. చిన్నప్పటి నుండే నాకు మెడిసిన్ చదవాలనే కోరిక ఉండేది. దానికోసం నాన్నను యం.ఎల్.టి. చేస్తానని అడిగాను. వెంటనే ఒప్పుకొని సరే అన్నారు.

హైదరాబాద్‌లో చేస్తానని చెప్పాను, సరే నీ ఇష్టం అన్నారు. నన్ను విడిచి ఉండలేరని నాకోసం నాతోపాటు వాళ్ళు కూడా హైదరాబాద్‌లోనే ఉందాం అని అనుకున్నారు. అందరం కలిసి హైదరాబాద్‌లో ఉండడానికి వెళ్ళాము. ఆ తర్వాత నన్ను మంచి కాలేజీలో చేర్చారు. నాన్ననే నన్ను కాలేజీ దగ్గరకు తీసుకువెళ్ళి తీసుకువచ్చేవాడు.

అమ్మ ప్రొద్దునలేచి తొందరగా ఇంట్లో పని మొత్తం చేసుకొని నాకు కాలేజీకోసం, నాన్న ఆఫీసుకోసం టిఫిన్ తయారుచేసి పెట్టేది. లేచి తయారు అయి నాన్న, నేను టిఫిన్ తిని బయలుదేరేవాళ్ళం. నాన్న ముందుగా నన్ను కాలేజీ దగ్గర వదిలేసి వెళ్ళిపోయేవాడు.




A. Gangothri



మేము చాలా ఆనందంగా గడిపేవాళ్ళం. అయితే నా యం.ఎల్.టి. మొదటి సంవత్సరం గడుస్తున్న సమయంలో ఒకరోజు కాలేజీలో స్నేహితులందరూ బయటికి వెళ్ళారు. నువ్వు కూడా రావచ్చుకదా అని అడిగారు. నాకు భయమేసింది, నాకు ఇలాంటివి అలవాటు కూడాలేవు. కానీ వెళ్ళాలనిపించింది. నాన్నగారు ఏమంటారో అని భయమేసి, రాను అని చెప్పాను. నాన్నతో ఇంటికి వెళ్ళిపోయాను.

ఆరోజు తిని పడుకున్నాం. ఆ తర్వాతరోజు కాలేజీకి వెళ్ళాను. ఈరోజు కూడా మేము వెళ్తాం ఒకసారి రావచ్చు కదా, అంటూ స్నేహితులు అడిగారు.

నేను వెంటనే నాన్నగారికి కాల్‌చేసి అడిగాను. నాన్నగారు మా స్నేహితులతో బయటకి వెళ్తాను. వాళ్ళు మరీ రావచ్చు కదా అని అడుగుతున్నారు. నాన్న నిన్న అడిగితే వెళ్ళలేదు మళ్ళీ ఈరోజు కూడా అడుగుతున్నారు. వెళ్ళాలా? అని అడిగా! అప్పుడు నాన్న నీకు వెళ్ళాలని ఉంటే వెళ్ళు అమ్మ నీ ఇష్టం కానీ జాగ్రత్త అని అన్నారు. సరేనాన్న! అంటూ ఆనందంగా మా స్నేహితులకి చెప్పి నేను వస్తాను నడవండి అని అన్నాను. ఆరోజు మేము చాలా ఆనందంగా గడిపాము. మాఫ్రెండ్స్ నన్ను ఇంటిదగ్గర వదిలివెళ్ళారు. తర్వాతరోజు నాన్నకి దానిగురించి చెప్పుకుంటూ చాలా ఆనందపడ్డాను. నాన్న కూడా నన్ను చూసి చాలా మురిసిపోయారు. అలా ఎప్పుడన్నా ఒకసారి స్నేహితులతోనే గడపటం అలవాటయింది.

రోజురోజుకి బయట ఎక్కువగా గడపాలని అనిపించేది. ఒక్కరోజు కూడా నాన్నలేకుండా మాత్రం తినేదాన్ని కానీ, పడుకునేదాన్ని కాదు.


Hello..



కొన్నిరోజుల తర్వాత మా సీనియర్ రాకేష్, నేను కాలేజ్ నుండి మా ఫ్రెండ్స్‌తో బయటకి వెళ్ళేటప్పుడు మా వెనకాలే వచ్చి నాతో మాట్లాడడానికి వచ్చాడు. ఓయ్! కావ్య అంటూ పిలిచాడు. నాతో మాట్లాడడం మొదలుపెట్టాడు. నాపేరు రాకేష్, నేను నిన్ను మొన్న జరిగిన వార్షికోత్సవ ఉత్సవం (ఏన్వల్ ఫంక్షన్)లో చూశాను. నీ గురించి తెలుసుకుంటే మా జూనియర్ అని తెలిసింది. చాలా బాగా చదువుతావంట అంటూ మాటలు కలిపాడు నాతో. కానీ నాకు అతను మా సీనియర్ అని అతను చెప్పే వరకు తెలీదు. నేను ఎప్పుడు అతనిని చూడలేదు. కానీ మా స్నేహితులందరికి అతను తెలుసు. వాళ్ళందరు నాతో, మన సీనియర్ రాకేష్ అన్న చాలా మంచోడు అంటూ నాతో అతని గురించి చెప్పారు. సరే అన్నట్టే ఉన్నానేను. ఆ తర్వాత కొన్నిరోజులకి అతను అలా రోజు వచ్చి నాతో మాట్లాడడం మొదలుపెట్టాడు. నేను కూడా అతను మంచోడిలాగా అనిపించాడని అతనితో స్నేహం చేశాను. మేము చాలా దగ్గర అయ్యాము. నాన్నగారికి కూడా అతని గురించి చెప్పాను. అయితే నాన్నగారు అతనిని ఒకరోజు ఇంటికి పిలిచాడు.

మా ఇంట్లో వాళ్ళతో కలిసి తిన్నాడు. చాలా ఆనందంగా గడిపాడు. అలా అప్పుడప్పుడు మా ఇంటికి కూడా వచ్చేవాడు. అలా కొద్దికొద్దిగా మా పరిచయం ప్రేమగా మారేలా చేసింది. రాకేష్‌కి నేనంటే ప్రేమని నేను లేకుండా బ్రతకలేనంటూ నాతో నిజం చెప్పాడు. రాకేష్ గురించి తెలుసు కాబట్టి అతను చాలా మంచోడు అని అతని ప్రేమని కాదనలేకపోయాను. మేము ఎంత ఆనందంగా ఉండేవాళ్ళమంటే మమ్మల్ని చూస్తే కాలేజీలో అందరికి ఈర్ష్య కలిగేది. కానీ రాకేష్ మాత్రం నన్ను ప్రేమగా చూసుకునేవాడు. నాకు కూడా రాకేష్ అంటే చాలా ఇష్టం. ఒకరోజు కాలేజీకి వెళ్ళే సమయంలో హఠాత్తుగా నాకు ఒక కాల్ వచ్చింది.



A. Gangothri


Hello !
I am Shirisha
Hello !

కాల్ లేపి హలో! అన్నాను. ఆ కాల్ వచ్చింది మా సొంత ఊరు బిచ్కుంద నుండి. ఎవరు అని అడిగాను. నేను శిరీషా అంది. తను నా చిన్ననాటి ఫ్రెండ్. తను మన స్నేహితుడు అర్జున్ చనిపోయాడని చెప్పింది. నేను షాక్ అయ్యాను. వెంటనే ఎవరికి చెప్పకుండా నాన్నకి ఫోన్ చేసి విషయం చెప్పి వెంటనే బిచ్కుందకు హడావిడిగా ఒక్కదాన్నే బయల్దేరాను. రాకేష్‌కి కూడా చెప్పలేదు. హైదరాబాద్ నుండి బిచ్కుందకి వెళ్ళాలంటే కనీసం నాలుగు గంటల సమయం తీసుకుంటుంది.

ప్రొద్దున 9గంటలకు బయలు దేరితే నేను బిచ్కుందకి వెళ్ళేసరికి 1 గంట సమయం అయింది. బిచ్కుంద బస్టాండ్‌లో దిగి మా ఫ్రెండ్‌కి కాల్ చేశాను. తను వచ్చేంత సమయంలేదని నన్నే రమ్మని అడ్రస్ చెప్పింది. నేను సరే అని వెళ్ళాను.

వెళ్ళేవరకు శవాన్ని పాడెపై పడుకోబెట్టి అందరూ చుట్టుముట్టి ఏడుస్తున్నారు. నేను శవం దగ్గరికి వెళ్ళాను, మెల్లగా. మా ఫ్రెండ్స్ అందరూ ఉన్నారు. కానీ నాకు వాడు ప్రాణస్నేహితుడు. అసలు వాడి చావు నేను నమ్మలేకపోయాను. నేను బిచ్కుందలో చదువుకున్నప్పుడు ప్రతీరోజు నాతో స్కూల్‌కి వచ్చేవాడు. ఇంటిదగ్గర కూడా రోజు ఒకేదగ్గర ఆడుకునేవాళ్ళం మేమిద్దరం. వాడికి నేనంటే చాలా ఇష్టం. నేను హైదరాబాద్‌లో చదువుకోవడానికి వెళ్ళినప్పుడు వాడిని వదిలిపెట్టి వెళ్ళాల్సివచ్చింది.

నా ప్రతీ ఒక్క విషయాన్ని అర్జున్‌తో చెప్పుకునేదాన్ని. తనుకూడా ప్రతి ఒక్క విషయాన్ని నాతో చెప్పుకునేవాడు. అర్జున్ దగ్గర ఇప్పటివరకు ఏదీ దాచలేదు. తను కూడా నా దగ్గర ఏమీ దాచలేదు. అలాంటివాడు ఇంత హఠాత్తుగా ఎలా చనిపోతాడు అని నమ్మలేకపోయాను. అక్కడ వాళ్ళందరు ఏడుస్తున్నారు. కానీ నాకు మాత్రం  ఏడుపు రాలేదు.



A. Gangothri



అర్జున్ దగ్గరికి వెళ్ళి చూసేసరికి వాడిముఖం మీద అన్ని నీటిబొబ్బలు వచ్చి అక్కడక్కడ శరీరం మొత్తం రక్తం కారినట్లు ఉంది. శరీరం మొత్తం నీళ్ళతో ఉబ్బిపోయింది. నేను ఒకేసారి కళ్ళు మూసుకున్నాను. అసలేంటి ఇలా చనిపోయాడు? అని అడిగాను. అందరూ ఎవరినో ప్రేమించి మోసపోయి ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. కానీ వాళ్ళ అమ్మనాన్న మాత్రం చాలా ఏడుస్తున్నారు. వాడి శవం ముందు అందరూ డాన్స్‌లు చేసుకుంటూ డప్పు కొట్టుకుంటూ తీసుకెళ్తుంటే ఎంతో బాధగా అనిపించింది. మళ్ళీ నా జీవితంలోకి అలాంటి స్నేహితుడు రాడన్న నిజం నా మనసును పగిలేలా చేసింది. ఎప్పుడు నా ముందు చిరునవ్వు చిందించే అర్జున్ నా చిరునవ్వులు చెదిరేలా నన్ను విడిచివెళ్ళిపోయాడు. ఇంతకంటే నా జీవితంలో దరిద్రం ఇంకొకటి లేదు అని చాలా బాధపడుతూ వాడిని సమాధిలో పూడ్చడానికి తీసుకువెళ్ళేటప్పుడు వాళ్ళతో వెళ్ళాను.

సమాధిలో పూడ్చడం అయిపోయింది. అందరూ కార్యక్రమం అయిన తర్వాత వెళ్ళిపోతున్నారు. కానీ నేను అక్కడే చాలాసేపు గడిపి వెళ్దామని ఉండిపోయాను. ఆరోజు నాకు అసలు నిద్రరాలేదు. నేను బిచ్కుందలోనే ఉన్నాను. తర్వాతరోజు హఠాత్తుగా రాకేష్ నాకోసం బిచ్కుందకి వచ్చాడు. నన్ను కలిశాడు. నేను ఎంతో బాధలో ఉన్నాను. ఏంటి రాకేష్, ఇక్కడికి ఎందుకు వచ్చావు? ఎలా వచ్చావు? అంటూ రాకేష్‌ని అడిగాను. అప్పుడు రాకేష్, “ఏంటి కావ్య నువ్వు నాకు ఒక్కమాట కూడా చెప్పకుండా వచ్చేశావు. నిన్న నువ్వు కాలేజీకి ఎందుకు రాలేదా అని కాల్‌చేశాను. స్విచ్ ఆఫ్ వచ్చింది. ఎన్నిసార్లు కాల్ చేసినా కలవకపోవడంతో మీ ఇంటికి వెళ్ళాను. మీ అమ్మ నాన్నలను అడిగితే, నీ ప్రాణ స్నేహితుడు అర్జున్ చనిపోతే వెళ్ళావని చెప్పారు.”




A. Gangothri



సరే! వెళ్ళావు నాకొక మాట చెప్తే నేను కూడా నీతో వచ్చేవాణ్ణి కదా! నాకు ఎందుకు చెప్పలేదు! అంటూ రాకేష్ నన్ను అడిగాడు. అప్పుడు నేను అలాకాదు రాకేష్, నేను కాలేజ్‌కి వస్తుండగా హఠాత్తుగా నా ఫ్రెండ్ శిరీషా కాల్‌చేసి అర్జున్ చనిపోయాడని చెప్పింది. నాకు ఏమీ తోచలేదు, కాబట్టి వెంటనే వాడి దగ్గరికి వెళ్ళాలని నాన్నకి కాల్‌చేస్తే, నాన్న వెళ్ళమన్నారని ఎవరికి చెప్పేంత సమయం కూడా తీసుకోకుండా వచ్చాను. నేను వచ్చేవరకు అతన్ని పాడెమీద పడుకోబెట్టి అందరూ ఏడుస్తున్నారు. నేను వాడి దగ్గరికి వెళ్ళాను రాకేష్. ఆ శరీరాన్ని చూస్తే నాకు కళ్ళు తిరిగాయి. శరీరం మొత్తం నీటి బొబ్బలతో, ఏవేవో దెబ్బల్లాగా రక్తం కారుతుంది. ఏమైందో తెలుసుకోవాలని అందరిని అడిగితే, ఎవరినో ప్రేమించాడు, ఆ అమ్మాయి మోసం చేసిందని ఆత్మహత్య చేసుకున్నాడు, అంటున్నారు.

కానీ రాకేష్ అసలు అర్జున్ ఒకవేళ అమ్మాయిని ప్రేమిస్తే నాకు మాత్రం తప్పకుండా చెప్పేవాడు. తనకి ఎలాంటి బాధ వచ్చినా, ఆనందమొచ్చినా నాతో చెప్తాడు. నేను కూడా వాడితో చెప్పుకుంటాను రాకేష్ అంటూ రాకేష్‌కి చెప్పాను. అయితే ఏంటంటే, ఒక అమ్మాయి మోసం చేస్తే ఆత్మహత్య చేసుకునేంత ధైర్యం ఉందా అని ఆశ్చర్యంగా అనిపించింది. తను ఆత్మహత్య చేసుకొని ఉండడేమో, నాకు నమ్మాలని అనిపించడం లేదు అంటూ రాకేష్‌తో చెప్తూ బాధపడ్డాను. అవునా! మరి ఇప్పుడు ఏం చేద్దాం అని అడిగాడు రాకేష్. నాకు దానిగురించి మొత్తం తెలియాలి, తను ఆత్మహత్య చేసుకుంటే ఆ అమ్మాయితో మాట్లాడాలి, లేకుంటే ఏమై ఉంటుందో తెలుసుకోవాలి అని అన్నాను. రాకేష్ నేను ఒకసారి వాళ్ళ అమ్మానాన్నలని కలిసి విషయం అంతా తెలుసుకోవాలని చెప్పాను.





సరే అని రాకేష్ నన్ను అర్జున్ వాళ్ళింటికి తీసుకొని వెళ్ళాడు. వాళ్ళింట్లోకి వెళ్ళాము. వాళ్ళ అమ్మా నాన్న చాలా బాధపడుతున్నారు. నేను వెళ్ళి వాళ్ళతో మాట్లాడదామని వాళ్ళ అమ్మను పిలిచా! వాళ్ళు మమ్మల్ని కూర్చోమన్నారు. కూర్చొని ఇలా అడిగాను. అసలు ఏమైంది ఆంటీ అర్జున్‌కి, నిజంగానే ఆత్మహత్యనా? వాడు ఒక అమ్మాయిని ప్రేమించాడా? అని అడిగాను. అప్పుడు వాళ్ళ అమ్మ ఇలా చెప్పింది చాలా బాధపడుతూ, "లేదమ్మ అలాంటివాడు కాదు, చాలా మంచోడు, నీకు తెలుసు కదా! ఎప్పుడూ పనిమీదనే దృష్టి పెట్టేవాడు".

ఎందుకు ఆత్మహత్య చేసుకుంటాడు? “ మీతో లేదా బయట ఎవరితోనైనా గొడవకానీ పడ్డాడా? అంటూ వాళ్ళ అమ్మని అడిగాను.

లేదు... లేదు.... అసలు అలాంటివి ఏమీ లేవు. అంటూ ఏడ్చింది, అవునా సరే ఆంటీ మీరు ఏడ్వకండి. కానీ వాడు అసలు ఆ రోజు ఎక్కడికెళ్ళాడు? ఎలా చనిపోయాడు అని అడిగా. అర్జున్ రోజు తన పని తాను చక్కగా చేసుకొని వాడి ఫ్రెండ్స్‌తో సరదాగా గడిపేవాడు. ఆరోజు ప్రొద్దునలేచి చక్కగా స్నానం చేసి తిని, బయటకు వెళ్తున్న అని చెప్పాడు.



A. Gangothri



సరే! అన్నాను. మళ్ళీ మధ్యాహ్నం మూడు గంటలకి వచ్చి అమ్మ నాకు కొన్ని డబ్బులు కావాలి. మా ఫ్రెండ్ బర్త్‌డే ఉంది. బర్త్‌డే చేస్తాం అంటూ అడిగాడు, సరే నాన్న! కానీ జాగ్రత్త ఎక్కువ తిరగకు అని చెప్పాను. వాడు మంచిగా రెడీ అయి నా దగ్గర డబ్బులు తీసుకొని వెళ్ళాడు. అదే వాడిని చివరిసారి చూడడం.

దాని తెల్లారి మేము లేచేసరికి వాడు చనిపోయాడని బావిలో పడి ఆత్మహత్య చేసుకున్నాడని ఊరి ప్రజలందరూ శవాన్ని తీసుకెళ్ళండి అంటూ కబురుపెట్టారు. మేము హడావిడిగా బావిదగ్గరకు వెళ్ళాము. వాడి శవం చుట్టూ అందరూ నిలుచున్నారు. అసలు ఏం అర్థంకాలేదు. కానీ ఊరివాళ్ళందరూ వాడిగురించి చాలా తప్పుగా మాట్లాడుకుంటున్నారు. రాత్రి బర్త్‌డే చేద్దామని గుడికి కొద్దిగా దగ్గరగా ఉండే ప్రదేశానికి అర్జున్ వాళ్ళ ఫ్రెండ్స్‌తో వెళ్ళారు. అందరూ తాగి ఎంజాయ్ చేసి ఇంటికి వెళ్ళిపోయారు. కానీ అర్జున్ మాత్రం ఇంటికి వెళ్ళకుండా బావిలో దూకి చనిపోయాడు అని ఊళ్ళో వాళ్ళందరు మాట్లాడుకున్నారు.

అతని ఫ్రెండ్స్‌ని అడిగితే మాతోనే ఉన్నాడు కానీ మేమందరం ఇంటికి వెళ్ళిపోయాము వాడుకూడా ఇంటికి వెళ్తా అని చెప్పాడు అని అన్నారు.

కానీ వాళ్ళ ఫ్రెండ్స్‌లో ఒకతను, అయినా వాడు మాతో తాగినందుకు చనిపోలేదు. వాడిని ఒక అమ్మాయి ప్రేమించి మోసం చేసింది. అందుకే వాడు చనిపోయాడు కావచ్చు అని అబద్ధం చెప్పాడు. అది నమ్మి ఊరిప్రజలందరు తాగి అమ్మాయికోసం బావిలో పడి చనిపోయాడని అర్జున్ గురించి చెడుగా మాట్లాడుకున్నారు. కానీ నాకు మాత్రం అసలు నమ్మాలనిపించలేదు, అంటూ వాళ్ళ అమ్మ చాలా బాధపడుకుంటూ చెప్పింది. అవునా! అయితే వాడు వాళ్ళ ఫ్రెండ్స్‌తో కలిసి వెళ్ళాడా అని అనుకున్నాను. సరే! ఆంటీ మీరేం బాధపడకండి, జాగ్రత్తగా ఉండండి అని చెప్పి మేము అక్కడినుండి వెళ్ళిపోయాము. ఇంటికి వెళ్ళాక రాకేష్‌తో దాని గురించి మాట్లాడదామని అనుకున్నాను.




**A. Gangothri**



నిజంగా ఆత్మహత్య చేసుకున్నాడా? లేక ఇంకేం జరిగిందో! నేను ఎలా అయినా కనిపెట్టాలని రాకేష్‌తో చెప్పాను.

రాకేష్ నాతోనే నేను కూడా నీకు సహాయంగా ఉంటానని అన్నాడు. వద్దు నువ్వు వెళ్ళిపో హైదరాబాద్‌కి నావల్ల నువ్వు ఎందుకు ఇబ్బంది పడతావు, వెళ్ళిపో అని చెప్పాను. వద్దు నేను వెళ్ళను నేను వెళ్ళినా కూడా నీ గురించే ఆలోచిస్తా, నాతో నువ్వు లేకుండా ఉండడం నావల్ల కాదు, ఇక్కడే ఉంటా అని అన్నాడు. సరే అని ఇక్కడే ఉండమన్నాను. ఇద్దరం కలిసి దీని గురించి కనిపెడదామని అనుకున్నాము. ఇక ఏమాత్రం ఆలోచించకుండా ముందుగా వాళ్ళ ఫ్రెండ్స్‌తో మాట్లాడదామని అనుకున్నాము.

నేను,రాకేష్ కలిసి వాళ్ళ ఫ్రెండ్స్ దగ్గరికి వెళ్ళి, వాళ్ళని కలిసి విషయం గురించి అడిగితే వాళ్ళు ఇలా చెప్పారు, " మేము బర్త్‌డే కోసం అందరం కలిసి గుట్టమీద ఉన్న గుడికి కొద్దిగా దగ్గర్లోకి వెళ్ళాము. అక్కడైతే ఎవరు ఉండరు, అని ఆనందంగా గడపొచ్చు అని వెళ్ళాము. ఇలా అనుకోలేదు. బర్త్‌డే అయిపోయాక అందరం కలిసి తాగాము తర్వాత అందరికి తాగడం ఎక్కువైపోతుందని అప్పటికే సమయం రాత్రి 8 గంటలు కావొస్తుందని మళ్ళీ ఇంట్లో తిడతారని ఇంటికి వెళ్దాం అని అనుకొని అక్కడినుండి వెళ్ళిపోయాము.


A. Gangothri


WINE
WINE
BEAR
BEAR

అర్జున్‌ని అడిగితే తను  కూడా నేను వెళ్తాను మీరు వెళ్ళండి అని చెప్పాడు. మేం సరే వెళ్ళురా అని చెప్పి మేమందరం అక్కడినుండి వచ్చేశాము. తర్వాత తను వెళ్ళిపోయాడేమో అని అనుకున్నాము. కానీ ప్రొద్దున లేచేవరకు అర్జున్ చనిపోయాడని చెప్పారు. మాకేం అర్థం కాలేదు. మమ్మల్ని పిలిచి అడిగారు. మళ్ళీ మా మీద అనుమానపడతారేమో అని మాలో ఒకడు వాడిని ఒక అమ్మాయి ప్రేమించి మోసం చేసిందని, అందుకే వాడు ఆత్మహత్య చేసుకోవలసి వచ్చిందని అబద్ధం చెప్పాల్సి వచ్చిందని చెప్పాడు. ఆ తరువాత మేము వాళ్ళు అలా అబద్ధం చెప్పారని ఊరివారందరికి చెప్పి నిజం నిరూపిద్దామని అనుకున్నాము. అక్కడి నుండి వెళ్ళిపోయాము. ఆ తర్వాత ఇంకా ఏమైందో తెలుసుకోవాలని ఇద్దరం గుడిదగ్గరకు వెళ్దామని నిర్ణయించుకున్నాము.

ఆరోజు చీకటి కావడంతో ఎక్కువ సమయం కావడం వలన రాకేష్ నాతో ఇప్పుడే వద్దు ప్రొద్దున వెళ్దామని అన్నాడు. సరే! అని అన్నాను, నాకు ఇష్టం లేకపోయినా. రాకేష్‌ని మళ్ళీ ఎందుకు ఇబ్బంది పెట్టడం అని ఊరుకున్నాను. ఆరోజు రాత్రి పడుకున్నాము. రాకేష్ బాగానే నిద్రపోయాడు, కానీ నాకు నిద్రపట్టడం లేదు. ఎప్పుడు తెల్లవారుతుందా అన్నట్టు అనిపించింది.

అలా తెల్లవారిన తర్వాత తొందరగా లేచి గుడిదగ్గరకు వెళ్దామని రాకేష్‌ని నిద్రలేపాలని తన దగ్గరకు వెళ్ళాను. కానీ పాపం రాకేష్‌కి ఒంట్లో బాగాలేదు. ఒళ్ళంతా కాలిపోతుంది నాకేం తోచలేదు.



A. Gangothri


Hospital

ఇక ఈ సమయంలో ముందుగా రాకేష్‌ని హాస్పిటల్‌కి తీసుకెళ్ళి చూయించాను. డాక్టర్ కొద్దిసేపు విశ్రాంతి తీసుకోమన్నారు. రాకేష్‌ని ఇంటికి తీసుకెళ్ళి మాత్రలు వేసి పడుకోబెట్టాను. అమ్మా నాన్నకి కాల్ చేశాను. వాళ్ళు కంగారు పడ్డారు. వాళ్ళు కూడా బిచ్కుందకి వస్తానన్నారు. కానీ నేను వద్దన్నాను. జాగ్రత్త అని చెప్పారు. సరే! అన్నాను. ఆ తర్వాత రాకేష్‌ని బాగా చూసుకోవాలి, అని అతని దగ్గరే ఉండిపోయాను. తర్వాతరోజు కొద్దిగా జ్వరం తగ్గింది. రాకేష్‌కి కొద్దిగా తగ్గినాక వెళ్దామని అనుకున్నాను. ఆ తర్వాత సాయంత్రం 4 గంటలు కావొస్తుంది.

ఇక బయలుదేరుదామని రాకేష్‌ని అడుగుదామని అనుకున్నాను. కానీ అతను పడుకున్నాడు. నాకేం తోచక నేను ఒక్కదాన్నే వెళ్ళాలని నిర్ణయించుకున్నాను. హడావిడిగా రాకేష్‌కి చెప్పకుండా ఇంట్లోనుండి బయల్దేరాను.

ఆ గుడి కొద్దిగా దూరమే అయినా నాస్నేహితుడి చావు వెనుక ఉన్న అసలైన నిజం తెలుసుకోవాలని వెళ్ళాను. అని రాసి ఉంది, తన డైరీలో. ఆ డైరీ చదవడం పూర్తయింది. తను గుడికి బయలుదేరడం వరకే రాసింది ఉంది. అంటే ఆ గుడి దగ్గర ఉన్న బావిలో తను చనిపోయింది. ఆ గుడికి వెళ్ళాకే ఆమెకి ఏదో అయింది, అసలు ఏమై ఉంటుంది? ఆ గుడిలో ఏముంది? తన ప్రాణస్నేహితుడు అర్జున్ మరియు కావ్య ఇద్దరు కూడా ఆ పాలగుండంలోనే పడి చనిపోయారు అంటే ఏదో బలమైన నిజం ఆ పాలగుండంలోనో లేదా ఆ గుడిలోనో ఉందని నాకర్థమైంది.

వెంటనే ఆ డైరీ చదివిన తర్వాత వాళ్ళింట్లో నుండి బయలుదేరి ఇంటికి వెళ్ళిపోయాను. అయితే నాకొక విషయం అర్థం కాలేదు. కావ్య గుడికి వెళ్ళి తిరిగిరాకుండానే చనిపోయింది. మరి ఆరోజు ఇంట్లోనే ఉండిపోయిన రాకేష్ పరిస్థితి ఏంటని, రాకేష్ ఇంకా బ్రతికేఉన్నాడా? లేదా చనిపోయాడా? అనే సందేహం వచ్చింది.




A. Gangothri



ఏమీ అర్థం కాకపోవడంతో ఒకదగ్గర నెమ్మదిగా కూర్చుండి ఆలోచిసూ్తా ఉండిపోయాను. అలానే నిద్రపోయాను. కొద్దిసేపయ్యాక అమ్మమ్మ నా దగ్గరికి వచ్చి నన్ను నిద్రలేపింది. ఏమైంది ఇక్కడ పడుకున్నావు? అని అడిగింది. ఏమీ లేదన్నాను. ఒంట్లో బాగాలేదా మరి? అని ఒళ్ళు తాకిచూసింది. కానీ నాకేం కాలేదు. నా దగ్గర కూర్చొని ఏమైంది నీకు దేనిగురించైనా ఆలోచిస్తున్నావా? అని అడిగింది. నేను అమ్మమ్మకి విషయమంతా చెప్పాను.

ఆ అమ్మాయి ఇలా గుడిదగ్గరకి వెళ్ళిన తర్వాతనే తిరిగి రాకుండా చనిపోయింది. తన లవర్ రాకేష్ ఇంకా బ్రతికున్నాడో, చనిపోయాడో తెలియడం లేదు. ఒకవేళ రాకేష్ బ్రతికుంటే నాకు అసలు విషయం తెలుస్తుంది అమ్మమ్మ అని చెప్పాను. అమ్మమ్మ ఇప్పుడు ఏం చేస్తావు మరి అని అడిగింది. నాకదే విషయం అర్థం కావడం లేదు. రాకేష్‌ని మాత్రం ఎలా అయినా కనిపెట్టాలి అమ్మమ్మ అని అడిగాను.

ఆ తర్వాత అమ్మమ్మ, నువ్వు ముందుగా కావ్య వాళ్ళ ఫ్రెండ్ శిరీషా ఉందిగా, తనని కలవమని చెప్పింది. తనకేమైనా రాకేష్ గురించి తెలిసుంటుందేమో అని అడగొచ్చు అని సలహా ఇచ్చింది. అవును ఇది నిజమే. ఎలా అయినా ముందుగా శిరీషాని కలుద్దామని అనుకున్నాను. శిరీషా అడ్రస్ కనుక్కొని తనని కలిశాను.

అలా కావ్య గురించి అడిగినప్పుడు రాకేష్ తెలుసా? అని అడిగాను, అవును తెలుసు, తను కావ్య బాయ్‌ఫ్రెండ్ కదా! అని అంది శిరీషా. అవును, అతనని చూసావా? కలిసావా? అని అడిగాను.




A. Gangothri



?
యందుకు ?
భయం

అవును అర్జున్ చనిపోవడంతో వాళ్ళిద్దరు కలిసి అతని చావు వెనుక ఉన్న కారణం కోసం వెతుకుతున్నామని చెప్పారు. కానీ కొన్నిరోజుల తర్వాత హఠాత్తుగా కావ్య చనిపోయిందని కబురు రాగానే నాకు చాలా భయమేసింది. మళ్ళీ తను కూడా ఆ బావిలోనే చనిపోవడంతో నేను దాని దగ్గరకు వెళ్ళడం, ఆ విషయం గురించి ఆలోచించడం కానీ చెయ్యలేదు. ఆ సంఘటన తరువాత ఎవరితో మాట్లాడలేదు. ఎవరు నన్ను అడగలేదు, అని చెప్పింది శిరీషా.

అవునా! మరి రాకేష్ గురించి ఏమైనా తెలుసా? అని అడిగాను. రాకేష్ బ్రతికే ఉన్నాడని కానీ అతను కావ్యకి అలా కావడంతో తట్టుకోలేక ఎవరికి ఏమి చెప్పకుండా వెళ్ళిపోయాడని, కావ్య వాళ్ళ అమ్మా నాన్న చెప్పడంతో విన్నాను. నాకు రాకేష్ గురించి కూడా అంతగా ఏమీ తెలీదు అని చెప్పింది.

మరి కనీసం రాకేష్, కావ్య నీతో మాట్లాడినప్పుడు నీ దగ్గర రాకేష్ ఫోన్ నెంబర్ ఉండాలి కదా! కనీసం అదైనా ఉందా? అని అడిగాను. అవును నా దగ్గర రాకేష్ సెల్‌నెంబర్ ఉంది. ఒకసారి కావ్యకోసం రాకేష్‌కి కాల్ చేద్దామని నెంబరు తీసుకున్నాను, అని చెప్పింది. వెంటనే రాకేష్ నెంబరు తన దగ్గరనుండి తీసుకుని ఇంటికి వెళ్ళిపోయాను.



A. Gangothri


Hello!
Hello!

ఇంటికి వెళ్ళిన తర్వాత నేను ముందుగా రాకేష్‌కి కాల్ చేద్దామని అనుకున్నాను. కానీ అతను నిజం చెప్తాడో లేదో అనే సందేహంతో చెయ్యాల? వద్దా? అని ఆలోచించాను. కాల్ చేస్తే ఏదో ఒకటి తెలుస్తుంది అని నెంబర్‌కి కాల్ చేశాను. కాల్ రింగ్ అవుతుంది. కాల్ లిఫ్ట్ చేసి మగ గొంతుతో హలో అన్నారు, నేను అది రాకేష్ గొంతే కావచ్చు అని హలో! అన్నాను. ఎవరుమీరు? అని అడిగాడు. రాకేష్, నా పేరు అనుకుంటూ నా గురించి చెప్పాను. అయితే నాకెందుకు కాల్ చేశారు? అని అడిగాడు రాకేష్. నేను... మాది బిచ్కుంద నేను కావ్య వాళ్ళ ఇంటిదగ్గరే ఉంటాను అని చెప్పాను. అవునా! సరే అని అన్నాడు. నాకు మీరొక సహాయం చేయాలి అని అడిగాను. నేను చేయగలనా? అసలు అని అడిగాడు రాకేష్. నేను మొత్తం కథంతా చెప్పాను. మాది చందూర్ అమ్మమ్మ వాళ్ళ ఊరు బిచ్కుందకి వచ్చినప్పుడు ఒకరోజు కావ్య శవం చూసి ఏమైందా? అని కనుక్కుందామని వాళ్ళింటికి వెళ్ళాను. తనది ఆత్మహత్య కాదని తను మీతోనే కలిసి ఉందని మీకు జ్వరం రావడంతో మిమ్మల్ని వదిలి గుడికి బయలుదేరిందని తనడైరీలో రాసుకుంది.

అక్కడివరకు మాత్రమే నాకు తెలిసింది. ఆ తర్వాత ఏమైంది? మీరు ఎక్కడికి వెళ్ళారు? ఆ గుడికి వెళ్ళిన కావ్య ఎందుకు తిరిగి రాలేదు? మీరు తన కోసం వెతకలేదా? అంటూ అడిగాను. అప్పుడు రాకేష్ "ఆరోజు నేను పడుకున్నాక నన్ను వదిలి కావ్య గుడి దగ్గరికి వెళ్ళాలని అనుకొని బయలుదేరింది. కాసేపయ్యాక నాకు మెళకువ వచ్చి లేచి చూసేసరికి తను ఇంట్లో లేదు. ఎంత వెతికినా దొరకలేదు. గుడి దగ్గరికి ఏమైనా వెళ్ళిందా ఈ సమయంలో అని భయపడి వెళ్ళాను. అప్పుడు రాత్రి 7 గంటలు, చీకట్లో ఏమీ కనిపించలేదు. మెల్లిగా దగ్గరకు వెళ్తుండగా పాలగుండం దగ్గర కావ్య నిలుచున్నట్లు అనిపించింది.




పాలగుండం

కావ్య! అని పిలిచాను. తను పలకడంలేదు, తనకి వినపడడం లేదేమో అని దగ్గరకు వెళ్తుండగా...ఆ పాలగుండం నుండి ఏదో వెలుతురు వచ్చినట్లుగా అనిపించింది. దాంట్లోకి కావ్య తొంగి చూసింది. ఏమై ఉంటుందా అని నేను ఒక అడుగు ముందుకు వేశాను. హఠాత్తుగా ఒకేసారి కావ్య ఆ పాలగుండంలోకి దూకింది. నాకు చాలా భయమేసింది. ఏం చేయాలో అర్థంకాక అక్కడినుండి పారిపోయాను. ఎవ్వరికి చెప్పకుండా మా ఊరికి వచ్చేశాను. ఆ తర్వాత అందరూ తనగురించి మాట్లాడినప్పుడు ఆత్మహత్య చేసుకుందని అన్నారని తెలిసింది. అని చెప్పాడు రాకేష్. అవునా! ఎందుకు పాలగుండంలోకి తను దూకింది? అని అడిగాను నేను. ఏమో కానీ, కావ్య తన ప్రాణస్నేహితుని చావు వెనక నిజం కనిపెట్టడం కోసం తను వెళ్ళి అదే పాలగుండంలో చనిపోవడమేంటో! అర్థం కాలేదు.

కానీ అందరూ అందులో పడి ఆత్మహత్య అయితే చేసుకోవడం లేదు. ఆ పాలగుండంలో ఏదో ఉండి ఉంటుంది. అందుకే అందరు చనిపోతున్నారు, అని రాకేష్ నాతో చెప్పాడు.

అవునా! సరే అని నేను కాల్ పెట్టేశాను. నాకు అసలు ఏమైందో ఏమీ అర్థం కావడం లేదు. ఈ విషయం ఎవరికి చెప్పాలో అర్థం కాలేదు. వెంటనే ఆ గుడి పంతులుకి ఏమైనా తెలిసుంటుందేమో అని ఆయన దగ్గరికి వెళ్ళాను.

ఆ పాలగుండంలో చాలా మంది చనిపోతున్నారని, ఆత్మహత్య చేసుకుంటున్నారని పంతులు అన్నారు. పంతులు గారికి అన్ని కావ్యకు జరిగిన సంఘటన గురించి రాకేష్ చెప్పిన విషయాన్ని మొత్తం వివరించాను. పంతులు ముందుగా నమ్మలేదు. కానీ, నేను పంతులుకి అర్థం అయ్యేవిధంగా చెప్పాను. అప్పుడు పంతులు దాని గురించి ఆలోచించి సరేనమ్మ! నేను ఆ పాలగుండంలో ఏముందో తెలుసుకుంటాను. అని ఊరి పెద్దవారికి కబురుపెట్టాడు పంతులుగారు. ఊరి వాళ్ళందరు వచ్చి, దాని గురించి మాట్లాడుకున్నారు.


A. Gangothri



అసలు విషయం ఇదా! అని తెలుసుకొని ఆ పాలగుండంలో ఏముందో తెలుసుకోవడానికి ప్రయత్నం చేశారు. ఎలా కనుక్కోవాలో ఎవరికి తెలియదు పంతులు ఎంతో ప్రయత్నించినా అతనితో కాలేదు. ఆ గుడికి సంబంధించిన గ్రంథాలను చదువుదామని పెద్దలందరూ. కలిసి ఆ గ్రంథాలను వెతికారు.

పాలగుండంలోని అసలు రహస్యం :

అలా పంతులుగారు గ్రంథాలను చదువుతుండగా ఆ గుడి ముందర ఉన్న పాలగుండం కట్టకముందు ఆ స్థలంలో నిధి ఉండేదని, అది అమ్మవారి నిధి అని, పాలగుండం తవ్వినప్పుడు బయటికి రాలేదని, పున్నమి రోజుల్లో మాత్రమే దాని ప్రభావం ఎక్కువగా చూపించి వెలుతురుగా బయటికి వచ్చి, ఆ వెలుతురిని చూసి ఎవరైతే ఆ పాలగుండంలో ఉన్న నిధివైపు తొంగిచూస్తారో వారిని ఆ నిధి బలితీసుకుంటుంది అని గ్రంథాలలో రాసి ఉంది.

అప్పుడు పంతులు ఈ విషయం చదివి ఊరి పెద్దలందరికి దీని గురించి చెప్పాడు. మళ్ళీ దానిలోకి ఇలాగే ఇంకెవరైనా తొంగిచూస్తే చనిపోతారని ఇలాంటి ప్రమాదాలు ఇంకా జరగకూడదని ఆ బావిని (పాలగుండాన్ని) మూసివేయాలని నిర్ణయించుకున్నారు. పాలగుండాన్ని మూసివేసి ఊరిమొత్తం అటువైపు వెళ్ళద్దని చాటింపు వేశారు. కానీ ఆ పాలగుండంలో నిధిని మాత్రం తీయడానికి ఎవరు ప్రయత్నించలేరు. ఎందుకంటే ముందు వాళ్ళలాగానే వీళ్ళని కూడా నిధి ఘోరంగా బలితీసుకుంటుందేమో అన్న భయం. కాబట్టి ఆ నిధి ఆ పాలగుండంలోనే ఉండిపోయింది.




A. Gangothri



ఈ కథ నుండి నాకర్థమయింది ఏమిటంటే, ఒకవేళ ఈ హత్య గురించి నేను కాకుండా ఇంకెవరైనా ముందు నుంచే ఆలోచించి ఉంటే ఇంతమంది ప్రాణాలు ఆ నిధి బలితీసుకునేది కాదు. ఆ ఊరికి ఎలాంటి ప్రమాదం వచ్చేదికాదు. ఏదైనా ఒక ప్రమాదం జరిగితే దాని గురించి చెడుగా ఆలోచించకుండా, మంచిగా ఆలోచించి దాన్ని పరిష్కరించుకోవాలి, ఏదైనా మనది అనుకొని పనిచేసినప్పుడే

ఆ ఊరివాళ్ళలో ఒక్కరైనా నా ఊరికి సమస్య వస్తే నాకు వచ్చినట్లే అని దాని గురించి ఆలోచించి ముందడుగు వేస్తే ఇంతమంది ప్రాణాలు పోయేవికావు. ఉన్నఊరు కన్నతల్లి లాంటిది, కన్నతల్లిని ఎలాగైతే ప్రేమిస్తావో, ఊరును కూడా అలాగే ప్రేమించాలి. అప్పుడే ఊరు కూడా మనల్ని ప్రేమిస్తుంది.

## About the Author



Ms. Gangothri Ashannagiri hails from Chandur (Village), Chandur Mandal, Nizamabad district. Her parents Narsagoud Ashannagari and Kavitha Ashannagari are a true inspiration to the young Author. She has completed her SSC at Telangana State Model School, Varni and Intermediate from Telangana State Model College, Varni. She is currently pursuing Degree III year, BSC (MPC) at TGSWRDC, Nizamabad. She enjoys writing stories, listening to contemporary music and trying her hand at cooking new recipes and also singing. Her favourite genres of works include motivational stories, horror and crime. The story in her current work, 'Palagundamlo Pasidibomma' is a thriller story that revolves around an old temple in a village. The story is inspired by true incidents that the author encountered in her own village.

SCHOOL OF
EMERGING WRITERS
Telangana Social Welfare
Residential Educational Institutions Society

9 789348 512239